ఎస్సైను కలిసిన కలిగొట్ల కూటమి నాయుకులు

విశాలాంధ్ర - దేవరాపల్లి: దేవరాపల్లి మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన టి.మల్లేశ్వరరావును కలిగొట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ కూటమి సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువతో సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రుపోటు నారా యణమూర్తి, బోడ్డు పాలవెల్లి, గొర్రుపోటు దేమునాయుడు, మలిరెడి రాజు నాయుడు పాల్గొన్నారు.

సినర్జిన్ ఫార్మా ప్రమాదంలో గాయపడిన కార్మికుడు మృతి



- నాలుగుకి చేరిన మృతుల సంఖ్య

విశాలాంధ్ర - పరవాడ: జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని సినర్జిన్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా జార్కండ్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు ఓయాబన్ కొరాహ్ (24) ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఆగస్టు 22వ తేదీ అర్ధరాత్రి సినర్జిన్ పరిశ్రమలో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడగా ఆ నలుగురు మృతి చెందారు. వీరిలో జార్కండ్ రాష్ట్రానికి చెందిన రోయన్ అంగీరియా (22) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత నెల 24వ తేదీన మృతి చెందగా, అదే రాష్ట్రానికి చెందిన మరో కార్మికుడు లాల్‌సింగ్ పుర్తి(21) చికిత్స పొందుతూ 25న మృతి చెందాడు. అలాగే విజయనగరంకు చెందిన కెమిస్ట్ కె. సూర్యనారాయణ(35) కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత నెల 26న మృతి చెందాడు. ప్రస్తుతం జార్కండ్ రాష్ట్రానికి చెందిన ఒయాబన్ కోరాహ్ కూడా మృతి చెందాడు. కాగా సినర్జిన్‌లో గాయపడిన నలుగురుకి నలుగురు మృతి చెందారు. అయితే కోరాహ్ మృతిని వెల్లడించకుండా గోప్యంగా ఉంచేందుకు కంపెనీ యాజ మాన్యం అధికారులు ప్రయత్నించినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతకు ముందు ముగ్గురు మృతుల వివరాలు వెల్లడించిన అధికార యంత్రాంగం నాల్గో మృతుడి వివరాలు ఎందుకు వెల్లడించలేదని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ ప్రమాదంపై ప్రభుత్వం నియమించిన కమిటీ విచారణ నివేదికను బయటపెట్టాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యాలు భద్రత ప్రమాణాలను అమలు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఫార్మాపరిశ్రమల్లో భద్రత ఆడిట్ నిర్వహించి ప్రభుత్వం కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కె.కోటపాడు: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి వద్ద ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికులు, నల్ల బ్యాడ్జి ధరించి 6 రోజుల నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, కాంట్రాక్టర్ల సెక్యూరిటీ సూపర్వైజర్లను పెట్టడం వలన ప్రతి నెలా సక్రమంగా జీతాలు కూడా చెల్లించకుండా, పెరిగిన వేతనాలు ఇవ్వకుండా వర్కర్ల జీవితాలతో వారు ఆటలాడుకుంటున్నారని మండి పడ్డారు. గత 5 నెలలుగా దశల వారీగా వేతనం కోసం, ఉద్యోగ భద్రత కోసం ఉద్యమాలు, శాంతియుత పద్ధతిలో నిరసన ధర్నాలు చేస్తున్నప్పటికీ దీనిపై సంబంధిత జిల్లా అధికారులు దృష్టి సారించక పోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం జీఓ వున్నప్పటికీ శ్రమకు తగిన జీతం ఇవ్వకపోగా సకాలంలో ప్రతి నెలా జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కష్టార్జితం దాచుకున్న పిఎఫ్ డబ్బులు కూడా కాంట్రాక్టర్లు దోచు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల అందరికీ ఈ నెల 15వ తేదీలోగా బకాయి జీతాలు చెల్లించాలని, తదితర న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా 15వ తేదీ తరువాత నుండి విధులు భవిష్కరణ వంటి కార్య క్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, దేవు డమ్మ, సత్యవతి, ఈశ్వరమ్మ, నాగేశ్వరరావు, అప్పలరాజు, శ్రీను పాల్గొన్నారు.

చోడవరం: ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారించాలని ఏ.పి. మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ఏ. ఐ.టి.యు.సి. అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులు నల్ల బ్యాడ్జిలతో చేస్తున్న నిరసనలు 6వ రోజు చేరడంతో శుక్రవారం నిరసన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సెక్యూరిటీ సూపర్వైజర్లను (దళారీ) కాంట్రాక్టర్ల పెట్టడం వలన ప్రతి నెలా సక్రమంగా జీతాలు కూడా చెల్లించకుండా, పెరిగిన వేతనాలు ఇవ్వకుండా వర్కర్ల జీవితాలతో వారు ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. సూపర్వైజర్లు అందరికీ ఈ నెల 15వ తేదీలోగా బకాయి ఉన్న అన్ని నెలల జీతాలు చెల్లించాలని, జీఓల ప్రకారం జీతాలు పెంచాలని, 2021 సం..జూన్ నెల నుండి రావాల్సిన వేతనానికి తగిన పిఎఫ్ డబ్బులు మొత్తం లెక్కలు చెప్పి జమ చేయాలని, ఇఎస్ఐ కార్డులు ఇవ్వకుండా ప్రతి నెల ఇఎస్ఐ పేరుతో వేతనంలో కట్ చేసుకున్న డబ్బులు మొత్తం తిరిగి శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు, సెక్యూరిటీ గార్డులకు, సూపర్వైజర్లకు అందరికీ చెల్లించాలని ఈ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా 15వ తేదీ తరువాత నుండి విధులు భవిష్కరణ వంటి కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగ, నూక రత్నం, కోటిబాబు , నూక రాజు, కుమారి,పాల్గొన్నారు.

వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర - నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని రామారావు పేటలో గల శ్రీ విద్యాంజలి హైస్కూల్ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పాఠశాల చైర్మన్ యక్కల అక్షజ్ కృష్ణ, కరస్పాండెంట్ శాంతి చేతుల మీదగా సుమారు 1200 ల మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే వినాయక ప్రతిమల వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించారు. ప్రతి ఊరు, వాడ మట్టి వినాయక ప్రతిమలనే వినాయక పూజకు ఉపయోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసే వినాయక ప్రతిమలు భూమిలో త్వరగా ఇంకి పోలేవని అదే మట్టి వినాయక ప్రతిమలు అయితే త్వరగా మట్టిలో కలిసిపోతాయన్నారు. వీటిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయితి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పాయకరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి అధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. పార్టీ యువ నాయకులు గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్ చేతులు మీదుగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఆచంట దొర, మండల ఉపాధ్యక్షురాలు నారపురెడ్డి పద్మావతి, జగ్గన్న దొర, బొండా సత్యనారాయణ, శివలంక నాగమల్లి, కర్రి బాబూరావు, సాధు శ్రీను, కట్టా సాయి, రమణ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలం కేంద్రం ఎస్.రాయవరంలో వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసురావు ఆధ్వర్యంలో తయారు చేయించిన సుమారు 400 మట్టి విగ్రహాలతో పాటు పసుపు కుంకుమ వినాయక చవితి పూజ పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి, గ్రామ పెద్దలు కర్రీ పెద్దబ్బాయి, కుర్రా కాశి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి: పట్టణంలోని పీవీ కాంప్లెక్స్ వద్ద వినాయక చవితి సందర్భంగా శుక్రవారం యలమంచిలి నియోజవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు వారి సోదరులు సుందరపు సతీష్ కుమార్ ఆర్థిక సహాయంతో మట్టి వినాయకుడు విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుందరపు సతీష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో చేసిన వినాయకుడి విగ్రహాలను ప్రజలకి ఉచితంగా అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల అధ్యక్షులు బోద్దపు శ్రీను,

గొర్లె నానాజీ, కొటారి సాంబ, కర్రీ ఝాన్సీ, నక్క శివ శంకర్, కౌన్సి లర్ మజ్జి రామకృష్ణ, సర్పంచ్ నాయుడు, ఆదారి రమణబాబు, ఆదారి ఆదిమూర్తి, బొద్దపు రమణ, లాలం సోమనాయుడు, పందూరి శ్రీను, కరణం రవి, కొటార్ నరేష్, లవడు లావరాజు, గుర్రాల శేఖర్, గుర్రాల రాము, పి సత్యనారాయణ, లంక రాజు, పిల్లా ఆదిబాబు, కర్రి స్వామి, దాడిశెట్టి పైడియ్య, భోజ జయరాం పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు ఆందోళన

విశాలాంధ్ర - గొలుగొండ: సచివాలయంలో ఏఎన్ఎం ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టుల్లో భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెనక్కి తీసుకోవాలంటూ కృష్ణ దేవి పేట పీహెచ్‌సీలో కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌హెచ్ఎం 6500 కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు 5000 అని మొత్తం 11,500 మందిని పక్కన పెట్టి సచివాలయంలో పనిచేసే జీఎన్ఎంచేసిన వారికి రెగ్యులర్ స్టాఫ్ పోస్టుల్లో ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఈ విధంగా ప్రభుత్వం చేయడంతో గత 15 ఏళ్లుగా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్న తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే ఖాళీగా ఉన్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సలను పర్మినెంట్ పోస్టులుగా భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో వెనక్కు తీసుకునే వరకు ఆందోళనలు చేపడతామని వారు అన్నారు.

కశింకోట బాయ్స్ హాస్టల్‌ను సందర్శించిన దాడి

విశాలాంధ్ర - కశింకోట: కశింకోటలో గల బాలుర హాస్టల్‌ను టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ శుక్రవారం ఉదయం సందర్శించారు. హాస్టల్లో గల మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకొని అధ్వానంగా ఉన్నాయని, ఇక్కడ కొత్త టాయ్‌లెట్స్ నిర్మించి అందుబాటులో ఉన్నా సరే వాటిని వినియోగంలోకి తీసుకురాలేదని హాస్టల్లో ఉంటున్న ఒక విద్యార్థి రత్నాకర్‌కు ఫోన్ ద్వారా వివరించడంతో రత్నాకర్ హాస్టల్‌ను పరిశీలించారు. ఈ మేరకు హాస్టల్ టాయ్‌లెట్స్ పరిశీలించి ఇక్కడి సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ హాస్టల్ అన్ని సౌకర్యాలతో కూడిన టాయ్‌లెట్స్ అందుబాటులో ఉన్నా వాటిని ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదని హాస్టల్ వార్డెన్‌ను ప్రశ్నించారు. పాతబడిన, శిథిలావస్థకు చేరిన టాయ్‌లెట్స్ వినియోగించలేక ఇక్కడి విద్యార్థులు ఆరుబయటకు వెళుతున్నారని వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ఆవరణ అంతా తుప్పలతో నిండిపోయి అపారిశుధ్యంగా ఉందని, ఇలాగేనా హాస్టల్‌ను నిర్వహించేదని నిలదీశారు. తక్షణమే హాస్టల్‌లో సౌకర్యాలు మెరుగువరచాలని, కొత్త టాయ్‌లెట్స్ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని లేకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని రత్నాకర్ హెచ్చరించారు. కార్యక్రమంలో వేగి గోపీకృష్ణ, వేగి దొరబాబు, తాకాశి కృష్ణ, ఆదారి నర్సింగరావు, వేగి పవన్ కుమార్, కొయిలాడ నాగు, వెంకటరమణ, పాపారావు, దాడి కృష్ణ తదితరులు రత్నాకర్ వెంట ఉన్నారు.

భవిత కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర - రావికమతం: రావికమతం భవితా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలు, సదుపాయాలను కల్పిస్తూ మండలంలో గల దివ్యాంగ విద్యార్థులకు విశిష్ట సేవలందిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులు జగన్నాథ నాయుడును, మేడవాడ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్

ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడును, సిఆర్పి రామారావును, బుచ్చయ్యపేట భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు దేముడు నాయుడును మండలంలో గల దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి శాలువా కప్పి మెమోంటోతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ శ్రీదేవి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

8న యాదవ మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా యాదవ వర్గానికి చెందిన 2023 - 24 సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో పదవ తరగతి 550 మార్కులు పైబడి, ఇంటర్మీడియట్‌లో 900 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 8వ తేదీన అనకాపల్లిలోని శ్రీ నూకంబిక అమ్మ వారి ఆలయం సమీపంలో లక్ష్మీ కల్యాణ మండపంనందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసు, విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖపట్నం మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా యాదవ సంఘం నాయకుల సమక్షంలో అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరిణికాన సాయినాథ్ బాబురావు సహాయ సహకారాలతో స్కాలర్ షిప్ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. మెరిట్ సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు యాదవ సంఘం నాయకులు హాజరుకావాలనే సంకల్పంతో వడ్డాదిలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద బుచ్చయ్యపేట మండల యాదవ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాస్ అధ్యక్షతన బుచ్చయ్యపేట మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు గోకివాడ కోటేశ్వరరావు, వియ్యపు అప్పారావు, చోడవరం నియోజక వర్గం అధ్యక్షుల మొల్లి ప్రసాద్, యూత్ అధ్యక్షులు తాతారావు, మండల ప్రధాన కార్యదర్శి సింగంపల్లి రమేష్ పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయ నిధికి రూ.10 లక్షల విరాళం

విశాలాంధ్ర - పరవాడ: వరద బాధితుల సహాయ నిధికి విశాఖ ఫార్మాసిటీ రూ.10 లక్షలు విరాళం ఇచ్చారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ కె.హరిప్రసాద్ అభ్యర్థన మేరకు తన వంతు సాయంగా సంస్థ రూ.10 లక్షల మొత్తాన్ని రాష్ట్ర విపత్తు నివారణ సంస్థకు నెఫ్ట్ ద్వారా అందజేసినట్లు విశాఖ ఫార్మా సిటీ డీజీఎం గిరిధర్ బక్షి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల వల్ల ఏర్పడ్డ నష్టం ఎవరూ పూడ్చలేనప్పటికీ తమకు తగ్గ సహాయం చేశామన్నారు. విశాఖ ఫార్మా సిటీ ఉద్యోగులు, స్థానిక పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి సహాయం అందించాలని అభ్యర్థించారు.

డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని కేశవరం సమీపంలో ఉన్న డెక్కన్ ఫైన్ కెమికల్స్ పరిశ్రమ ఉపాధ్యక్షులు కే.వీ.లక్ష్మీపతి రాజు పుట్టినరోజు పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియాతో బాధపడుతున్న పిల్లల కొరకు పరిశ్రమ నందు మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహణలో మదర్ బ్లడ్ బ్యాంక్ తో కలిసి మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం శిబిరంలో పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు 212 మంది రక్తదానం చేశారు.

జర్నలిస్టులకు సన్మానం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జర్నలిస్ట్ డే సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శుక్రవారం సన్మానం చేశారు. వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా జర్నలిస్టు డే సందర్భంగా జర్నలిస్టులను సత్కరించడం వాసవి క్లబ్‌కు ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే శుక్రవారం జర్నలిస్టులను సత్కరించారు. స్థానిక సాయి కుల్వంత్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కె.వి సత్యనారాయణ, కార్యదర్శి బి. గణేష్ గంగరాజు, కోశాధికారి డి సత్యనారాయణ, ప్రోగ్రాం చైర్మన్ పూసర్ల రాజా, వీక్ ఛైర్మెన్ వి హరినాథ్, ప్రాజెక్ట్ చైర్మన్లు కే. కోటేశ్వరరావు, బి.మంగరాజు, టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా సీనియర్ పాత్రికేయులు ఆదారి సాంబశివరావు (దేవకీ) తోపాటు మరికొంత మందిని సత్కరించారు. అలాగే పాత్రికేయులు బయ్యా కొండల రావు, పూస రాజా, నటరాజ్ లను సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం మరిచిపోకుండా జర్నలిస్ట్ డే సందర్భంగా మమ్మల్ని గుర్తించి గౌరవిస్తున్న వాసవి క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

వాడ్రపల్లిలో పశు బీమాపై అవగాహన

విశాలాంధ్ర - మునగపాక: పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలో వాడ్రపల్లి గ్రామంలో పశు బీమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు తమ పశువులకు బీమా చేసుకోవడం వలన పశువు చనిపోతే తను ఆర్థికంగా నష్టపోకుండా అవకాశం ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ, బిపిఎల్ వాళ్లు రైతు వాటాగా 20 శాతం ప్రీమియం చెల్లించాలని, మిగతా 80 శాతం ప్రీమియంని ప్రభుత్వం చెల్లిస్తుందని, ఐపీఎల్ వాళ్లు రైతు వాటాగా 50 శాతం ప్రీమియం చెల్లించాలని, మిగతా 50 శాతం ప్రీమియంని ప్రభుత్వం చెల్లిస్తుంది అని తెలియజేశారు. అలాగే పశువు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలి యజేశారు. పశువులకు క్రమం తప్పకుండా ఏలికల పాముల మందు పట్టించు కోవాలని సూచించారు. మరింత పశు సమాచారం కోసం రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 88 00 సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన మాజీ జెడ్పీటీసీ

విశాలాంధ్ర - మాకవరపాలెం: నూతనంగా స్థానిక పోలీస్ స్టేషన్‌కి బదిలీపై వచ్చిన ఎస్సై దామోదర్ నాయుడుని శుక్రవారం మాకవరపాలెం మాజీ జడ్పీటీసీ రుత్తల శేషుకుమార్ కలిశారు. ఉపసర్పంచ్ లాలం రాము, మాకవరపాలెం ఐ టీడీపీ ఇన్‌చార్జి పైల విక్రమ్ కుమార్, టీడీపీ నాయకుడు రుత్తల రవి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. శేషుకుమార్ మాట్లాడుతూ మండల పరిధిలో శాంతిభద్రలపై పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) మోహన్‌రావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్)గా ఎల్. మోహన్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డీఎస్పీ డీ.ఎస్.ఆర్.పీ, రాజమండ్రిలో పనిచేస్తూ పదోన్నతిపై సాధారణ బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) గా బదిలీపై వచ్చారు. శుక్రవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి, జిల్లా ఎస్పీ ఎం.దీపికని మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛాన్ని అందజేశారు.

డ్రైనేజీల్లో పూడికలు తీయాలి

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో సిహెచ్ నాగపురం గ్రామంలో డ్రైనేజీల్లో పూడికతీతలు తీయకపోవడంతో విష జ్వరాలైన మలేరియా, డెంగీ వంటి వ్యాధులు బారినపడి ఆసుపత్రి పాలు అవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గడచిన ఐదు సంవత్సరాల నుండి పంచాయతీలో ఇదేవిధంగా డ్రైనేజీల్లో ఎక్కడ చెత్త అక్కడ దర్శనమిస్తుందని వారు అన్నారు. ఈ విషయాలపై అనేకమార్లు సంబంధిత అధి,కారులు దృష్టికి తీసుకు వెళ్లినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పూడికలు తీయించకపోవడంతో దోమలు విజృంభించడంతో హాస్పటల్‌లో చేరి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన దయనీయ పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పూడిక తీతలు తీయించి జ్వరాల బారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉందని లేకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

రిషి విద్యా సంస్థలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - నర్సీపట్నం: స్థానిక నర్సీపట్నం రిషి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రిషి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోన సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినీ విద్యార్థులు మంచి ప్రణాళికను వేసుకొని , ఉన్నత భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, రాబోయే తరాల వారికి మార్గదర్శకంగా ఉండాలన్నారు. తమ విద్యాసంస్థల్లో, చదువుకున్న ఎంతోమంది, విద్యార్థులు, ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. గత విద్యా సంవత్సరంలో, టౌన్ టాపర్స్‌గా నిలిచిన కె.దుర్గా గాయత్రి, (ఎంపీసీ), వి.ప్రణతి (బైపీసీ), రెడ్డి సత్యనారాయణ (సీఈసీ)లను పుష్పగుచ్ఛాలతో

సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దీనిలో భాగంగా అధ్యాపక బృందానికి విద్యార్థిని విద్యార్థులు మెమొంటోలు అందించి ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ ఆర్.వై.నాయుడు, అధ్యాపక బృందం హాజరయ్యారు.

విశాలాంధ్ర ▸ అనకాపల్లి
పేజీ: 2
శనివారం 7, సెప్టెంబర్, 2024

ట్రాన్స్ జెండర్స్‌కు గుర్తింపు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో అనకాపల్లి:ట్రాన్స్ జెండర్ పోర్టల్ లో లాగిన్ అయి గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ట్రాన్స్ జెండర్స్ కు గుర్తింపు కార్డులు , సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎమ్. దీపిక తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాల విభజన తర్వాత ఇప్పటివరకు అనకాపల్లి జిల్లాలో 11 మంది ట్రాన్స్ జెండర్స్ కు గుర్తింపు కార్డులతో పాటు సర్టిఫికెట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్ పోర్టల్ లో లాగిన్ అయి గుర్తింపు కార్డు , సర్టిఫికెట్ కోసం అప్లై చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ట్రాన్స్ జెండర్ పోర్టల్ లో నమోదు చేసుకున్న మరో 7 మందికి నేడు గుర్తింపు కార్డులతో పాటు సర్టిఫికెట్లను కలెక్టర్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్స్ తో మాట్లాడి వారు ఎదుర్కొనే సమస్యల్ని కలెక్టర్ అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని అదే విధంగా ఇళ్ల మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో విన్న ప్రతిభావంతులు శాఖ సహాయ సంచాలకులు జగదీష్, ట్రాన్స్ జెండర్స్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సిద్ధి వినాయక 28వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - కశింకోట: కశింకోట మేజర్ పంచాయతీ, కస్పా వీధిలోని శ్రీ సిద్ధివినాయక ఆలయ 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథుగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.

భక్తులతో కిటకిటలాడిన అడ్డు రోడ్డు మార్కెట్

విశాలాంధ్ర - యస్. రాయవరం : వినాయక చవితి సందర్భంగా ముఖ్య వ్యాపార కేంద్రం అడ్డురోడ్డులో భక్తులతో కిటకిటలాడింది. చవితి సందర్భంగా భక్తులు పూజా సామాగ్రి వినాయకుడు విగ్రహాలను కొనుగోలు చేసేందుకు భారీ సంఖ్యలో రావడంతో మార్కెట్ అంతా సందడిగా నెలకొన్నది. భక్తులు తమ కావాల్సిన వస్తువులు కొనుగోలు చేయడం జరిగింది.

శ్రీ ప్రకాష్‌లో రోటరాక్టు యంగ్ లీడర్స్, సబల కార్యవర్గ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల నందు రోటరాక్టు క్లబ్స్ అయిన యంగ్ లీడర్స్, సబల కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ రోటరాక్టు కమిటీ చైర్మన్ టి.రవి హాజరయ్యారు. యంగ్ లీడర్స్ అధ్యక్షునిగా ఐ. చరణ్, సబల అధ్యక్షురాలిగా కె. సాత్విక, కార్యదర్శులుగా జాఫర్, అనురాధ కార్యవర్గ సభ్యులతో తుని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సిహెచ్. మంగరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా టి. రవి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడానికి ముందంజ లో ఉండే రోటరీ పరివారం ఈ ఏడాది పోలియో నివారణ, ఆరోగ్య సంరక్షణ దృష్టిలో పెట్టుకుని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సంస్థకు చెందిన అసిస్టెంట్ గవర్నర్ పి. పద్మావతి, కార్యదర్శి ఎన్. వీర్రాజు, కోశాధికారి కె.కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదలైన బి.జె.పి. సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - చోడవరం: భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి పిలుపు మేరకు అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జే.వి.ఎస్. రాజు సభ్యత నమోదు ప్రారంభించారు. రైతులందరూ చురుగ్గా పాల్గొనాలని భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, అందరికీ సభ్యత్వం ఇప్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భీమేశ్వరమ్మ, చోడవరం అసెంబ్లీ కన్వీనర్ రమణమూర్తి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొడ్డెడ రావు, మాజీ అధ్యక్షుడు బైన కామేశ్వర రావు, సీనియర్ నాయకులు, రైతులు కార్మికులు పాల్గొన్నారు.

జనసేన నుంచి గంటల మూర్తి తొలగింపు

విశాలాంధ్ర - చీడికాడ: జనసేన పార్టీ చీడికాడ మండల అధ్యక్షుడు గంటల మూర్తిని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు తొలగించడం జరిగిందని మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ అన్నారు. మాడుగుల మండలం ఘాట్రోడ్ జంక్షన్‌లో కార్యకర్తలు నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమూర్తి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు దృష్టికి రావడంతో ఆయనను తొలగించడం జరిగిందన్నారు. త్వరలో పార్టీ మండల అధ్యక్షుడిని నియమిస్తామని ఆయన తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా చేపడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మాడుగుల మండల అధ్యక్షుడు గ్రట్టెడ్డి శివాజీ, ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, దాసరి అచ్యుతరావు, కుంచ అంజిబాబు, పడాల చాణిక్య, కెవి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజించండి... పర్యావరణాన్ని కాపాడండి

ఎం వి ఆర్ సతీమణి సూర్య కుమారి

విశాలాంధ్ర కసింకోట: మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడవలసిన అవశ్యకత అందరికీ ఉందని ప్రముఖ పారిశ్రామికవేత్త సంఘ సేవకులు ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు సతీమణి సూర్య కుమారి, తనయుడు రాజేష్ పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం అనకాపల్లి నరసింగరావు పేటలో గల వేంకటేశ్వరరావు నివాసం వద్ద వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ వారి సతీమణి ఆయన కుమారుడు శుక్రవారం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు స్వస్తి పలకండని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా చైతన్యవంతులు

కావాలని సమాజ వికాసానికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

త్వరలో జనవాణి కార్యక్రమం

విశాలాంధ్ర,నక్కపల్లి: త్వరలో పాయకరావుపేట నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలపై జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. ఈ సందర్భంగా నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెలా 9 తేది నుండి పాయకరావుపేట నియోజకవర్గ స్థాయిలో నాలుగు మండలాల్లో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, తొలివిడతా నక్కపల్లి పార్టీ కార్యాలయం ఈ నెలా 9 తేది నుండి ప్రతి రోజు ఉదయం నుండి 12 గంటలకు వరకు గ్రామాల్లో రోడ్లు, ఫించన్స్, కాలువ తదితర సమస్యలపై ప్రజల నుండి అర్జీ స్వీకరించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో తక్షణమే సమస్యలు పరిష్కారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యాలయం ఇంచార్జు నియమించినట్లు తెలిపారు. జనవాణి కార్యక్రమనికి కాగిత ఎంపిటిపి అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, ఉపమాక జనసేన పార్టీ అధ్యక్షుడు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, పిక్కి స్వామి అందుబాటులో ఉంటాన్నారు. కష్టాలో ఉన్న తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఆరు కోట్ల విరాళం ప్రకటించిన డిప్యూటి సియం పవన్ కళ్యాణ్‌కు దన్యవాదాలు తెలిపారు.

అనంతరం నక్కపల్లి సిఐ కుమారస్వామి కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సేనాపతి బాబూరావు మాస్టర్, దార్లపూడి రంగా, గణేష్, చంద్రరావు, పిక్కి స్వామి, బత్తిన గోవింం, జగన్, జగన్నాధరావు, చిన్న, శ్రీను, రాము యారయ్య, తమ్మారావు, నాగరాజు, రమణ, రాజు, సతీష్, లోవరాజు, వెంకటరమణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని డాక్టర్ వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీతయ్యపేట కూడలి వద్ద మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టి సుమారు 300 మట్టి గణపతి విగ్రహాలు, వినాయక వ్రతకల్పం (పుస్తకం) మరియు ఒక మొక్కను ఉచితంగా శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ డాక్టర్ వెంకటేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక బుచ్చయ్యపేట మండల విశాలాంధ్ర రిపోర్టర్ తాతారావు మాట్లాడుతూ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుల విగ్రహాలను పూజించాలన్నారు. కృత్రిమగా లభించే ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన పర్యావరణానికి హానికరమని, హానికర రసాయనాలతో తయారు చేసిన గణపతిని నిమర్జనం చేయడం వలన జలవనరులు కాలుష్యానికి గురికావడం జరుగుతుందని, వీటి వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవాలపై ప్రభావం కలుగుతుందన్నారు. బుచ్చయ్యపేట మండల పరిసర ప్రాంతాలలో అతి తక్కువ ధరకే నాణ్యమైన వైద్యం అందిస్తూ

తోటకూరపాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఫార్మసీని స్థాపించి పేదలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తున్న డాక్టర్ వెంకటేష్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్ తో పాటు గురుభవానిలు ప్రజలు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ వారోత్సవాల్లో

విలేకరులను సత్కరించిన వాసవి క్లబ్

విశాలాంధ్ర - చోడవరం: వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అధ్యక్షుడు కలగర్ల శేషగిరిరావు ఆధ్వర్యంలో స్థానిక పత్రిక ప్రతినిధులు (విలేకరులను) పత్రిక దినోత్సవం (జర్నలిస్టు డే) సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చీమకుర్తి ప్రభాకర్ మాట్లాడుతూ క్లబ్ వ్యవస్థాపకుడు కె.సి. గుప్తా జన్మదినోత్సవం సందర్భంగా ప్రతీ ఏడాది క్లబ్ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 1 నుండి ప్రారంభమైన వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం, వృద్ధాశ్రమానికి కిరాణా సరుకులు వితరణ, ఉషోదయ కాలేజి లో యువతకు సందేశం, విలేఖరులకు సన్మానం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కల గర్ల శేషగిరిరావు వాసవి క్లబ్ కార్యదర్శి కలగర్ల అప్పల నరసింహమూర్తి వాసు, కోశాధికారి పసుమర్తి లక్ష్మణ, డిప్యూటీ గవర్నర్ శ్రీనాథ్ వెంకట మాధవ (మధు), ఆర్.సి. సతీష్, వనిత క్లబ్ అధ్యక్షులు ఉషశ్రీ, కార్యదర్శి జానకి, కోశాధికారి

తులసి, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, విఠల్ రావు, నాగేశ్వరరావు జోన్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - కసింకోట: ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులుకు గంజాయి మత్తు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అనకాపల్లి ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ అధ్యక్షతన డ్రగ్స్, గంజాయి మత్తు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సదస్సు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, యువకులు డ్రగ్స్ మత్తు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యపరమైన సమస్యలు, జైలు పాలు కావద్దని అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. యువతకు ఉద్యోగాలు లేకపోవడం వలన ఇటువంటి గంజాయి మత్తు మాదిగ ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఆ మత్తులో అమ్మాయిలు మహిళలు విద్యార్థులు పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ఈ మధ్యకాలంలో ఎక్కువైందని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతికిన చర్యలు చేపట్టాలని ఇటువంటివి వ్యాపారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డివైఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దిశ ఎస్ఐ వి. రాములమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపాలని మరి ఏ ఇతర కార్యకలాపాలు ముఖ్యంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆమె అన్నారు. వీటికి బానిసలు కావడం వల్ల గంజాయి మత్తు మాదక డ్రంక్ అండ్ డ్రైవ్ కు పలు సెక్షన్లు ద్వారా శిక్షలు అనుభవించుకు తప్పదని వాటి జోలికి పోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు టీచర్లను డాక్టర్లను లాయర్లను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె సందర్భంగా విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం మరో విశిష్ట అతిథిగా డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి మత్తు మాదిక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని దీనివల్ల దీర్ఘకాలంగా పాటు అనేక వ్యాధులుకు గురవుతారని ఆయన చెప్పారు. గుండు జబ్బు క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని వీటన్నిటికీ దూరంగా ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థులందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు

తీసుకోవాలని గంజాయి మత్తు మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యమే ముద్దు అని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అడ్వకేట్ జి. సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు గాని స్నేహితులతో సరదాలకు పోయి గంజాయి మత్తు ద్రవ్యాలు తీసుకోవడం మంచిది కాదని వాటన్నిటిని ఈ సమాజంలో నిర్మూలిం చడానికి విద్యార్థులు యువకులు అందరూ భాగస్వాములు కావాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వీటి తీసుకోవడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలే కాకుండా చట్టపరంగా అనేక శిక్షలు వారిపై పడతాయి దీంతో జైలు పాలు అయ్యి వారి కుటుంబానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అటువంటి సమస్యలు తెచ్చుకోవద్దని విద్యార్థులుకు సూచనలు చేశారు. విద్యార్థినిలు పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన ఏడిపించిన నిర్భయ, దిశ చట్టాలు చట్టాల ద్వారా కఠినమైన జైలు శిక్ష పడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శివాజీ, కళాశాల ప్రిన్సిపాల్ డి. స్వాతి, రైటర్ నవీన్, అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సాయి కృష్ణ ఆధ్వర్యంలో

రెండువేల వినాయక విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర - మునగపాక: మండల కేంద్రమైన మునగపాకలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయికృష్ణ ఆధ్వర్యంలో రెండువేల మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు.మట్టి గణపతిని పూజించండిబి పర్యావరణాన్ని రక్షించండి అనే నినాదం తో శుక్రవారం,శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అతిథులుగా ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ సుందరపు సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు సుందరపు సతీష్ మాట్లాడుతూ మట్టి వినాయకుల పూజించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, దాడి ముసిలి నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురామ్, డొక్కా నాగ భూషణం, దాడి శివ, పెంటకోట శ్రీరామ మూర్తి, బొడ్డేడ అప్పల నాయుడు, విల్లురి సాయిరామ్, దాడి అప్పలనాయుడు, వేగి కృష్ణ, ఆడారి శ్రీకాంత్, మల్ల నర్సింగరావు, మల్ల శేషు,

కాండ్రేగుల శంకర్, రామగిరి రాము, అరబుపాలెం బుజ్జి, ఆడారి లక్ష్మణరావు, బీలా లక్ష్మణ రావు , ఆడారి గోవింద్,శరగడం జగన్, బొడ్డేడ ప్రసాద్, సూరిశెట్టి అప్పలనాయుడు, ఇల్లిందల గోవింద, భాగ్యరాజు, రంగాల అనిల్, సరస్వతి, యశోధ కృష్ణ మండలంలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు మీరు చేసిన సహాయం ఏమిటి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తనకు 40 శాతం ఓట్లు వేశారని గొప్పలు చెప్తున్నా వ్యక్తి విజయవాడకు విపత్తు సంభవిస్తే తనకు ఓట్లు వేసిన వారికి ఏం సహాయ సహకారాలు అందించారో జగన్ రెడ్డి పత్రికా ముఖంగా తెలియజేయాలని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డిని డిమాండ్ చేశారు. విజయవాడకి 113 సంవత్సరాలు క్రితం విపత్తు సంభవించిందని, మరల ఇప్పుడు సంభవించిందని, ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి,మంత్రులు, శాసనసభ్యులు, అధికార యంత్రాంగం శక్తికి మించి పని చేస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 సంవత్సరాలు వయసులో గత ఐదు రోజులు గా 20 గంటలకు పైగా పనిచేస్తున్నారని 2004లో హుదూద్ తుఫాన్ వచ్చినప్పుడు విశాఖపట్నంలో ఉండి సహాయ సహకారాలు అందించిన దానికంటే నేడు ప్రజలు చంద్రబాబుపై ఉంచిన నమ్మకంతో ప్రజలకు జరిగిన ఆస్తి ప్రాణ నష్టాలు అన్నార్తులకు సేవలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర సహకారంతో బోట్లు, హెలికాప్టర్లు, ఆర్మీ, స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు, ఇతర జిల్లాల్లో ఉన్నవారు సైతం వరద బాధితులకు తమ వంతు సహకారాన్ని అందిస్తే, వైసిపి మాజీమంత్రులు ఆర్కే రోజా పేర్ని నాని అంబటి రాంబాబు బొత్స వంటివారు ప్రభుత్వంపై బురద రాజకీయాలు చేస్తున్నారని, ఒక్క రూపాయి సహాయం అందించకుండా , ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ వాళ్ళు పరివర్తనలో మార్పు రాలేదని, వరద కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి సూచన చేసినట్లయితే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అలాకాకుండా, కృష్ణలంక రిటర్నింగ్ వాల్ మేమే పూర్తి చేసాం కాబట్టి వరదలు రాలేదని గొప్పలు చెప్పుకోవడమే తప్ప, వాస్తవానికి రిటర్నింగ్ వాల్ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 141 కోట్లతో రెండున్నర కిలోమీటర్లు పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వం మారడంతో వైసీపీ పూర్తి చేసిందని అంతే తప్ప, వారు ఘనత ఏమీ లేదని నాగ జగదీష్ అన్నారు. బుడమేరికి గేట్లు ఎత్తేసారని చెప్పడం వీరికి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నాలు చేయడం, అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం మినహా మరో పని లేదని , వైసిపి ప్రభుత్వం లో సిఐడి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని చెప్పి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేశారని, పది సంవత్సరాలుగా అమరావతిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై తక్షణం కేసులు నమోదు చేయాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుడమేరకు మూడు చోట్ల గండ్లు పడడంతో గత ప్రభుత్వం కాలువలకు రెండున్నర మీటర్లు లోతు పూడికలతో కూడుకుపోయి ఉందని ఇటువంటి పరిస్థితుల్లో వరద ఒక్కసారిగా విజయవాడ పై విరుచుకుపడిందని, ఈ గండ్లు పూడ్చడానికి జల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సూచనలు చేయడంతో రెండు గండ్లను పూడ్చివేశారని, వాతావరణం సహకరించడంతో ఆర్మీ సహకారంతో మూడవ గుండ్లను పూడ్చి వేసేయడానికి అవకాశం ఉందని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.